క్రమ క్రమంగా బయటపడుతున్న

# సంఘమేశ్వరాలయం

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** గత కొన్ని నెలల క్రితం నీటిలో మునిగి ఉండి శ్రీశైలం జలాశయంలో నీటి మట్టం తగ్గుతుండటంతో సంఘమేశ్వరాలయం క్రమ క్రమంగా బయటపడుతుంది. ఆలయ శిఖర భాగం పూర్తిగా బయటపడటంతో భక్తులు చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. సోమవారం ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ ఆధ్వర్యంలో నీటి నుంచి బయటపడిన ఆలయ శిఖర భాగానికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీశైలం జలాశయంలో ఇదే విధంగా మిగతా 2లో



నీటి నుంచి బయల్పడిన ఆలయ శిఖర భాగం

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 14 జనవరి 2025 | పేజీలు 8

## గ్రామాల్లో కళతప్పుతున్న సంక్రాంతి సంబరాలు

- కనుమరుగవుతున్న డూడూ బసవన్న
- అరుదుగా కనిపిస్తున్న గంగిరెద్దుల విన్యాసాలు



గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు లేక బోసిన కూర్చున్న గంగిరెద్దు కళాకారులు

**ఓర్వకల్లు,మేజర్ న్యూస్ :** పట్టణ సంస్కృతి గ్రామాలకు పాకి పచ్చని గ్రామాలు కలతప్పుతున్నాయి. గతంలో సంక్రాంతి పండుగ వచ్చిందంటే పచ్చని గ్రామాల్లో రైతుల ఇంట సందడి గంగిరెద్దుల కళాకారులు గంగిరెద్దులతో డూడూ బసవన్న ఇటు రారా.. అయ్యవారికి దండంపెట్టు.. అమ్మవారికి దండం పెట్టు... దొరవారికి దండం పెట్టు అంటూ బసవన్నల విన్యాసాలతో మిగతా 2లో

## బ్రహ్మోత్సవం.. శోభాయమానం



కైలాస వాహనంపై విహరించిన ఆదిదంపతులు

- శ్రీగిరిలో వైభవోపేతంగా సంక్రాంతి ఉత్సవాలు
- కైలాస వాహనంపై విహరించిన ఆదిదంపతులు
- నేడు నందివాహనసేవ

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల మహా క్షేత్రంలో మకర సంక్రమణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. సకల భోగ సౌభ్యాలనిచ్చే భోగి పర్వదినాన సోమవారం పార్వతీ సమేత మల్లికార్జున స్వామి కైలాస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి మిగతా 2లో

## కమనీయం గోదారంగనాథుల కళ్యాణోత్సవం



టీజీ వెంకటేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ధనుర్మాసాన్ని పురస్కరించుకొని కర్నూలు నగరంలో గోదారంగనాథుల కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయ సమితి నిర్వహకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు మిగతా 2లో

రోడ్డెక్కిన దౌలత్ ఖాన్
### కుటుంబం
2లో

ముగ్గుల పోటీలకు
### అనూహ్య స్పందన
8లో

భగవాన్ శ్రీ బాలసాయి బాబా వారి జన్మదిన వేడుకలు మరియు ప్రపంచ శాంతి సదస్సు
తేది : 14-01-2025, ఉదయం 7.గం॥ ల నుండి బాబా వారికి అభిషేకం, శ్రీ చక్రార్చన, భజనలు, దీన జన సేవా మరియు ప్రపంచ శాంతి సదస్సు భగవాన్ శ్రీబాలసాయి బాబా ఆశ్రమం, శ్రీనిలయం, కర్నూలు నందు జరుగును.
దీన జన సేవా కార్యక్రమంలో భాగంగా
మెగా మెడికల్ క్యాంప్
ఓమ్ని హాస్పిటల్, అమ్మ హాస్పిటల్, ఆర్క హాస్పిటల్ ఆధ్వర్యంలో
B.P, Sugar, E.C.G, Bone Density, Consultation టెస్టులు ఉచితంగా చేసి మందులు ఉచితంగా ఇవ్వబడును.
మధ్యాహ్నం 1.00 గం॥లకు అన్నప్రసాదం
సాయంత్రం : 6.00 గం॥ల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు
శ్రీ నటరాజ నృత్య కళామందిర్ బృందంచే కూచిపూడి, జానపద, భరతనాట్యం, పేరిణి, కథక్ నాట్య ప్రదర్శనలు జరుగును. అన్నమయ్య సంకీర్తనలు, భక్తి పాటలు మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును.
భగవాన్ శ్రీబాలసాయి బాబా వారి జన్మదిన వేడుకల లో పాల్గొని బాబా వారి దివ్య ఆశీస్సులు పొందగలరు.
భగవాన్ శ్రీ బాలసాయి బాబా సెంట్రల్ ట్రస్ట్



క్రమ క్రమంగా బయటపడుతున్న

# సంఘమేశ్వరాలయం

(మొదటి పేజి తరువాయి)

నీటి మట్టం తగ్గితే మరికొన్ని రోజుల్లోనే ఆలయం పూర్తిగా బయటపడి పూజలు జరిగే అవకాశం ఉంది. ప్రతి ఏడాది ఈ ఆలయం నీటిలో మునగడం తేలిన తరువాత పూజలు జరుగడం విశేషం.



శిఖరానికి పూజలు చేస్తున్న ఆలయ పురోహితులు

# కమనీయం గోదారంగనాథుల కళ్యాణోత్సవం

(మొదటి పేజి తరువాయి)



మాట్లాడుతున్న నందిరెడ్డిసాయిరెడ్డి

తీర్థ, ప్రసాదాలతోపాటు అన్నవితరణ చేశారు.

**దండగేరిలో:** పాత నగరంలోని దండగేరిలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని శ్రీసీతారాముల ఆలయంలో నిర్వహించిన గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ పూజారులు టీజీ వెంకటేష్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పరమేష్, భక్తులు పాల్గొన్నారు.

**భరతమాత ఆలయంలో:** నగరంలోని నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలో ఉన్న భరతమాత ఆలయంలో సోమవారం గోదారంగనాథుల కళ్యాణాన్ని నిర్వహించారు. మొదటగా ఆలయ కమిటీ నిర్వహకులు విష్ణునామ సహస్రనామంతోపాటు వేదపండితులు మధుసూదన బృందం కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ 35ఏళ్లుగా భరతమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సందడి మహేష్, లలితా పీఠం వ్యవస్థాపకుడు లలితా సుబ్రమణ్యస్వామి, వీహెచ్‌పీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస రెడ్డి, శకుంతల, అన్నపూర్ణమ్మ పాల్గొన్నారు.



కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

# రామచంద్రాపురంలో భోగి మంటలు



భోగిమంటల్లో కార్యక్రమంలో పాల్గొన్న పువ్వాడ కుటుంబం

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో సోమవారం గ్రామంలోని కాలనీలలో తెల్లవారుజాము నుండి గ్రామ ప్రజలు భోగి మంటలు వేసి సంక్రాంతికి స్వాగతం పలికారు. పాతవస్తువులను మంటల్లో వేసి అగ్నిదేవుడికి ప్రదర్శనలు చేశారు. ఇంటింటా ముగ్గుల గొబ్బెమ్మలతో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామంలోని పువ్వాడ వెంకట రమణయ్య ఆధ్వర్యంలో భోగి మంటల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పువ్వాడ వెంకటరమణయ్య కుటుంబం గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# కూటమి పాలన రైతుల అభ్యున్నతికి పాటుపడుతుంది

**నందవరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారద్యంలో ఏర్పడ్డ కూటమి పాలన రైతుల అభ్యున్నతికి పాల్పడుతుందని నందవరం తెదేపా క్లస్టర్ ఇంచార్జ్, మాచాపురం మాజీ సర్పంచ్ కాశీంవలి, పూలచింత తెదేపా నాయకులు బండే గురుస్వామిలు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బివి జయనాగే శ్వరరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని మాచాపురం, నదికైరవాడి గ్రామాల్లో రైతులకు ప్రభుత్వం అందించిన మినీ గోకులాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పాడీ పెంపొందించేందుకు 90 శాతం రాయితీ రుణాలతో పశువుల పెంపకానికి నిధు లు అందించిన ఘుణతకూటమి పాలనకే దక్కిందన్నారు. రానున్న రోజుల్లో పశువుల పెంపకం దారులకు బీమా వర్తింపజేయనున్నారని తెలిపారు.సత్యారెడ్డి, వీరేష్, దబ్బాఈరన్న,ఉదయ్ గౌడు, బజారి ,వలి, జనసేన నాయకులు యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



మినీ గోకులం ఆరంభిస్తున్న కూటమి నేతలు

# ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఏ.కోడూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డు మధుసుధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దేరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చెన్నకేశవ స్వామి దేవాలయం ఆవరణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రకృతి పండుగ అని సాంస్కృతిక అంశాలు మానసిక వికాసానికి, శారీరక ఆరోగ్యానికి, ఏకాగ్రతకు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెసి కెనాల్ సాగునీటి సంఘం అధ్యక్షులు దేరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జయరాం రెడ్డి, మహిళలు, పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవం..శోభాయమానం

(మొదటి పేజి తరువాయి)



అమ్మవార్ల ఉత్సవ మూర్తులను మేళతాళాలతో అలంకార మండపం వద్దకు తోడ్కొని వచ్చి కైలాస వాహనంపై ఆశీనులను చేశారు.కైలాస వాహనధీశులైన స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు,వేదపండితులు ప్రత్యేక వాహన పూజలు చేపట్టారు.అనంతరం కైలాస వాహనంపై ఆశీనులైన ఆది దంపతులను ఆలయ ప్రదక్షిణ చేయించి క్షేత్ర పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. కైలాస వాహనంలో ఆశీనులైన స్వామి అమ్మవార్లను దర్శించడం వలన భక్తిభావాలు పెంపొందుతాయని,శివకటాక్షం లభిస్తుందని పండితులు వివరించారు.స్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలు సమర్పించి ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.ఈ పూజా కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు దంపతులు, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు,పీఆర్వో టీ.శ్రీనివాసరావు, శ్రీశైల ప్రభ సంపాదకులు అనిల్ కుమార్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామోత్సవంలో వివిధ కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**నేడు నంది వాహన సేవ :** సంక్రాంతి రోజు మంగళవారం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులు నందివాహన సేవలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను నంది వాహనంపై ఆశీనులు చేసి ప్రత్యేక పూజలు అనంతరం గ్రామోత్సవాన్ని నిర్వహిస్తారు.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పార్వతీ,పరమే శ్వరుల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు.ఆలయ ప్రాంగణంలోని స్వామి అమ్మవార్ల నిత్యకల్యాణ మండపంలో గంగాపార్వతీ సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా కల్యాణోత్సవం నిర్వహించనున్నారు.

**చెంచు భక్తులకు ప్రత్యేక ఆహ్వానం :** సంక్రాంతి బ్రహ్మోత్సవ కల్యాణానికి ప్రత్యేకంగా చెంచు భక్తులను ఆహ్వానించడం జరిగింది. స్థానిక సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ



(ఐ.టి.డి.ఏ) అధికారుల సహకారంతో చెంచుభక్తులు కల్యాణోత్సవాన్ని వీక్షించే ఏర్పాట్లు చేశారు.శ్రీశైల మహా క్షేత్రంలో గాఢమైన సంబంధం గల చెంచు భక్తుల సంస్కృతీ సంప్రదాయాలలో సంక్రాంతి కల్యాణోత్సవానికిఎంతో ప్రాముఖ్యత ఉంది. కాగా చెంచు భక్తులు శ్రీశైల భ్రమరాంబా దేవివారిని తమ కూతురిగా మల్లికార్జున స్వామివారిని తమ అల్లునిగా భావిస్తారు. అదే విధంగా స్వామివారిని చెంచుమల్లన్న, చెంచుమల్లయ్య అని ఆప్యాయంగా పిలుచుకుంటారు.కాగా కల్యాణోత్సవానికి విచ్చేసే చెంచు భక్తులకు దేవస్థానం తరుపున వస్త్రాలను (పురుషులకు పంచ,కండువా, మహిళలకు చీర, రవికవస్త్రం) కూడా అందజేయడం జరుగుతోంది.





# గ్రామాల్లో కళతప్పుతున్న సంక్రాంతి సంబరాలు

(మొదటి పేజి తరువాయి)

పల్లెలన్నీ సందడిగా మారి కళకళలాడేవి. కానీ నేడు ఆ సరదా పాటలతో గంగిరెద్దులను ఆడించి ప్రజలను, పిల్లలను సంతోషపెట్టే కళాకారులు కనుమరుగైపోతున్నారు. ప్రస్తుతం ఈ సాంప్రదాయాలకు ఆదరణ కరువై గంగిరెద్దులనాడించే కుటుంబాలు పట్టణాలకు వలస వెళ్లి కుటుంబ పోషణకు ఉపాధిని వెతుక్కోవడంతో ఈ సాంప్రదాయం క్రమంగా కనుమరుగైపోతుంది. పాశ్చాత్యసంస్కృతి పట్టణీకరణతో వాటిని ఆడించే కళాకారుల జీవితాలు చీకటి మయమై ప్రాచీనమైన గంగిరెద్దులాట విన్యాసాలపై ప్రభావం చూపుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. భారతీయ హిందూ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం మానవుల జీవన విధానంతో పాటు పశు సంపదకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. హిందువులు ఆవును గోమాతగా, ఎద్దును నందిగా పూజిస్తారు. ఆ పాడి పశువుల ప్రధాన పాత్రధారులే జానపద కళారూపం గంగిరెద్దులాట. పూర్వకాలం నుంచి మనుగడలో ఉన్న గంగిరెద్దులాట గ్రామాలతో పాటు పట్టణాల్లోని ప్రజలను అల్లరించేది. సంస్కృతి సాంప్రదాయా నికి అద్దం పట్టే పండుగ సంక్రాంతి, రైతన్నలు ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి అంది ధాన్యం రాశులు సంక్రాంతి పండుగకు కల్లాలకు ఇంటికి చేరడంతో రైతుల కళ్ళల్లో ఆనందం కనిపించేది. దీంతో గంగిరెద్దుల యజమానులు బసవన్నలకు బట్టలను బొంతలుగా కుట్టి వాటికి అద్దాలను పొదిగి ఆకర్షణ కోసం దండలు, రంగుల తోలు కుచ్చు, కాళ్లకు గజ్జలు మెడలో గంటలు వేసి అలంకరిస్తారు. కళాకారులు కూడా నెత్తిన రంగుల తలగుడ్డ, కోర మీసాలు పాతకోటు,దావూతి చేతికి వాచ్ ధరించి ఆకర్షణీయంగా తయారై సన్నాయి మేళం చేత పట్టుకొని అయ్యగారికి దండం పెట్టు అమ్మగారికి దండం పెట్టు అంటూ యజమాని పలికే పలుకులకు అనుగుణంగా బసవన్నలు తలాడిస్తూ విన్యాసాలు చేస్తుండేవి.

**విన్యాసాలు చేస్తూ ఆడిస్తూ ఆశీర్వదిస్తూ :** సంక్రాంతి పండుగ దినాల్లో గ్రామాలు పట్టణాల్లో ఇంటింటికి తిరుగుతూ గంగిరెద్దుతో విన్యాసాలు చేయిస్తూ రారా బసవన్న అంటూ అమ్మవారికి అయ్యవారికి దండం పెట్టు అనగానే కాలెత్తి సలాం చేస్తాయి. అలాగే ముందుకాలను చాతి మీద పెట్టుకొని ఆడిస్తూ తమదైన శైలిలో పొగుడుతూ ఆశీర్వచనాలతో తమ ఇంటికి వచ్చిన గంగిరెద్దును నందీశ్వరు డుగా భావించి పూజించి ధనం, ధాన్యం, వస్త్రారూపేనా, సమర్పించుకుంటారు. కాలానికి అను గుణంగా ప్రస్తుతం వ్యవసాయ రంగంలో ఆధునిక విప్లవాత్మక మార్పులు రావడంతో వ్యవసా యానికి వెన్నుదన్నుగా ఉండే పశు సంపద తగ్గిపోయి నేడు ఈ పరిస్థితి కారణమని పంటలు సాగు చేసినప్పటి నుండి చేతికొచ్చేవరకు యంత్రాలను ఉపయోగించడం వల్ల పశు సంపద తగ్గిపోయి యంత్రాలు కొనలేనిసన్నకారు రైతులు అరకొర పశువులతో నెట్టుకొస్తున్నారని గ్రామాలలోని పెద్దలు రైతులు అనుకుంటున్నారు.

# కోడిపందెలు, పేకాట నిర్వహిస్తున్న కఠిన చర్యలు – ఎస్.ఐ వెంకటేష్

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండలంలోని అన్ని గ్రామాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా కోడి పంద్యాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ వి. వెంకటేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూదం పూర్తిగా నిషేధమన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలందరి జీవితాలలో నూతన కాంతిని సంతోషాలు నింపాలని ఎస్.ఐ తెలిపారు. తెలుగు



సంస్కృతి సాంప్రదాయాల నేలవింపుతో సంతోషంగా సంక్రాంతి పండుగను నిర్వహించుకోవాలని మండల ప్రజలకు సూచించారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ వెంకటేష్ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాంపురం జాతరకు సర్వం సిద్ధం

- రేపు మహారథోత్సవం
- రాంపురం రెడ్డి సోదరులు ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- రథోత్సవంలో పాల్గొనున్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు





శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని రాంపురం గ్రామంలోని తుంగభద్రనదీ తీరంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి మహోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు సిద్ధమ య్యాయని ఆలయ ధర్మకర్తలు టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైఎస్సార్సిపి నేతలు ప్రదీప్‌రెడ్డి, ధరణీరెడ్డిల నేతృత్వంలో జాతర ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. బుధవారం జరిగే మహారథోత్సవం సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు జిల్లాలోని ఎమ్మెల్యేలతో పాటు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు హాజరు కానున్నారు.

**ఆలయ చరిత్ర :** ఆనాడు శ్రీరాముడు అరణ్య వాసం చేస్తూ, తుంగభద్రనదీ తీరంలో పర్యటించారు. ప్రాంతకాల పూజ నిమిత్తం శివలింగానికి పూజలు గావించారు. శ్రీరాముడిచే ప్రతిష్టించబడిన ప్రతి ఏటా కనుమ రోజున రామలింగేశ్వరుడి జాతర, మహారథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ.

**అందరూ ఆహ్వానితులే – ఎమ్మెల్యే**

శ్రీరామలింగేశ్వరస్వామి మా ఊరి దైవం. జాతర మహోత్సవానికి అన్ని ఏర్పాటు చేశాం. ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. రథయాత్రను పురస్కరించుకొని ఆలయానికి విద్యుత్ దీపాలతో అలంకరించారు. రథోత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ తరలి వచ్చి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# రారండి..సంక్రాంతి వేడుక జరుపుకుందాం..

- నేడు బుట్టా ఫౌండేషన్ ఆద్వర్యంలో ముగ్గుల పోటీలు
- శిల్ప కాలనిలో వేదికగా
- మాజీ ఎంపి బుట్టా దంపతుల చేతులతో బహుమతులు



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఎమ్మిగనూరు పట్టణంలో వైకాపా కార్యాలయం సమీపంలోని మైదానంలో సంక్రాంతి సంబరాలు నిర్వమిస్తునట్లు బుట్టా ఫౌండేషన్ నిర్వాహకులు బుట్టా నీలకంఠప్ప వెల్లడించారు. మంగళవారం ఉదయం ఆసక్తి ఉన్న మహిళలు శిల్పా కాలనీలో వైకాపా కార్యాలయం సమీపంలో జరిగే ముగ్గుల పోటీల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోటీల్లో గెలిచిన మహిళా మణులకు మొదటి బహుమతిగా 25 వేలరూపాయల వాసింగ మిషన్, ద్వితియ బహుమతి 20 వేల రూపాయల ఫ్రిజ్, మూడవ బహుమతి15 వేల రూపాయల మోబైల్‌ఫోన్, నాల్గవ బహుమతి 10 వేల రూపాయల టివి, ఐదవ బముమతి 5 వేల రూపాయల గ్రైండర్ బుట్టా రేణుక దంపతులుగా అందించ నున్నాం అన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళ ప్రతిభకు కన్సోలేషన్ బహుమతులు అందించడం జరుగుందన్నారు. కావున మహిళలు ఈ సంకాంతి పండుగను ఆనందంగా జరుపుకుందాం అంటూ త్వానిస్తున్నారు. కర్నూలు మాజీ ఎంపి, ఎమ్మిగనూరు వైకాపా సమన్వయకర్త బుట్టా రేణుక దంపతులు ..

# జీవితంలో విద్యార్థి దశ కీలకం

- ఎస్ఎన్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అపూర్వ కలయిక
- 33 ఏళ్లకు కలిసిన " క్లాస్‌మెట్స్ "



అపూర్వ కలయిక కలిసిన గురువులు, విద్యార్థులు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** మన జీవితంలో విద్యారింథ దశ చాలా కీలకం అయ్యిందని విశ్రాంత ఉపాద్యాయులు గోపాల్‌రెడ్డి , మల్లికార్జున ప్పలు పేర్కోన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్ ఎన్ ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల కలయిక " అతీయ సమ్మేళనం " అజంతా ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ముందుగా విద్యాబుద్దులు నేర్పిన గురువులకు వందనం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ చదువు చెప్పడంతో మిమ్ములను ప్రయోజకులు చేశామన్న ఆనందం మాకు మిగులుతుందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన1992-93 బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థుల కలయికతో ఆనందంగా అందరూ ముచ్చటించుకునే వీలు కలిగిందన్నారు. చదువుల వల్లనే సామాజిక స్పూర్తి కలిగి మంచి భాందవ్యాలు కలిగి ఉంటారన్నారు. 33 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులను చూసి పరమసించి పోతున్నాం అన్నారు. వారు చెప్పిన చదువులతో ఎవరెవరు ఏస్థాయిలో ఉన్నారని నాటి విద్యార్థులను బుజం తట్టి తెలుసుకున్నారు. చదువులను వృదా కాకుండా అందరూ సేవాదృక్పదం అలవరుచుకుని పేద విద్యార్థి కుటుంబాలకు అండగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలనాటి ఉపాద్యాయులు, బాగ్యమ్మ, సులోచన మ్మ, భ్రమరాంభదేవి, రఘు, మల్లికార్జున, శంకర్‌రావు, నర్శప్ప, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ మంటను ఆపకపోతే ప్రజలే అగ్ని తిరుగబడతారు




విద్యుత్ బిల్లులను దగ్ధం చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం విద్యుత్ బిల్లులను పెంచడం ఆపకపోతే ప్రజలే అగ్ని తిరుగబడతారని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్ హెచ్చరించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహం వద్ద సీపీఎం, సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భోగీమంటల్లో విద్యుత్ బిల్లులను వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గౌస్‌దేశాయి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రాక ముందు గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై మోపిందని, తనకు అధికారమిస్తే ఆ భారాన్ని తగ్గించడంతోపాటు భవిష్యత్తులో ఎలాంటి ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చిన అధికారంలోకి వచ్చిన నాలుగు నెలోల్ల రూ.20వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై వేసిందన్నారు. ప్రజలపై వేసి, వేయబోతున్న విద్యుత్ భారాలను రద్దు చేయకపోతే ప్రజలంతా ఐక్యమై తిరగబడే రోజుల మరెంతో దూరంలో లేదన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు రామాంజనేయులు, కెవి.నారాయణ, ఆనంద్‌బాబు, నగేష్, గురుశేఖర్, క్రిష్ణ, రంగప్ప, సాయిఉదయ్, నరసింహ, ఎల్లా గువేరా, శేషాద్రి, మునిస్వామి, రామక్రిష్ణ పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



మృతి చెందిన రాజేష్ కుమార్

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రేగడగూడూరు గ్రామం పొలిమేర వద్ద నీటి కుంటలో పడి రాజేష్ కుమార్ (35) అనే వ్యక్తి సోమవారం మృతి చెందాడు. ఎస్సై విష్ణు నారాయణ తెలిపిన వివరాల మేరకు పాములపాడు మండలం వాడాల గ్రామానికి చెందిన నిమ్మ రాజేష్ కుమార్ వెలుగోడుకు వరి నారు తీసుకునేందుకు వస్తుండగా రేగడగూడూరు పొలిమేర వద్ద వెంకటేశ్వర్లుకు చెందిన పొలం పంట కాల్వ కుంటలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. మూర్ఛ వ్యాధి రావడం వల్ల కానీ మోటర్ సైకిల్ వల్ల ఇబ్బంది పడటంతో నీటి కుంటలో పడి మృతి చెందడం జరిగిందన్నారు. రాజేష్ కుమార్ భార్య సుహాసిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రి తరలించి పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి




**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్షులు నాగమోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత ఎన్నికల ప్రచారంలో విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపిన భారం రూ.15 వేల కోట్లను ఇచ్చిన హామీ మేరకు ఆ భారాన్ని ప్రభుత్వమే భరించాలని అని అన్నారు. అనంతరం భోగి మంటలలో విద్యుత్ బిల్లులను దగ్దం చేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్, కృష్ణ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం నాయకుడి పరామర్శ



**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండల తెలుగు వాణిజ్య, జిల్లా ఉపాధ్యాక్షులు భరద్వాజ్‌శెట్టిని తెలుగుదేశం అధ్యక్షులు తిక్కారెడ్డి పరామర్శించారు. కొన్నిరోజుల క్రితం భరద్వాజ్‌శెట్టి కర్నూల్లో రోడ్డు ప్రమాదానికి గురికావడం జరిగింది. చికిత్స నిమిత్తం తన నివాసానికి చేరుకోవడంతో తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి భరద్వాజ్‌శెట్టి నివాసానికి వెళ్ళి పరామర్శించడం జరిగింది. అలాగే ఆరోగ్యంపై కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రమేష్‌శెట్టి, మహదేవ, యస్ఐ చంద్రమోహన్ ఉన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీట సంక్రాంతి

**– జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**



బహుమతులు అందజేస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ సంక్రాంతి పండుగ అని టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం పార్టీ కార్యాలయంలో పట్టణంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలు వార్డులకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పోటీల్లో పాల్గొన్నారు. ముగ్గులు, గంగిరెద్దుల ముగ్గులు, హరిదాసు కథలు, చెరుకు గడెలు, పాల పొంగులు, గాలిపటాలతో కూడిన అందమైన ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ మహిళలు ఎంతో వేడుకగా జరుపుకునే పండుగ సంక్రాంతి అన్నారు. పంటలు ఇంటికి చేరిన వేళ సిరి సంపదలతో కలకలలాడే పంగుగే సంక్రాంతి అన్నారు. అనంతరం గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్, న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి, ప్రముఖ న్యాయవాది రామచంద్రా రావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా ఉమామహేశ్వరుల పల్లకి సేవ



**బనగానపల్లెమేజర్,న్యూస్ః** భ్రమల్ల కొండల్లో వెలిసిన ప్రముఖ శైవక్షేత్ర మైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు సోమారం సందర్భంగా స్వామి అమ్మవార్లకు పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. స్వామి వారు ఉత్సవ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో అలంకరించి పల్లకిలో కూర్చొబెట్టి ప్రధాన ఆలయం చుట్టూ పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ చంద్రుడు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలంలో సంప్రదాయబద్ధంగా భోగి మంటలు



భోగి పండ్లను వేస్తున్న ఈవో

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** సాంస్కృతీ సంప్రదాయ పరిరక్షణలో భాగంగా శ్రీశైల దేవస్థానం భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం వేకువజామున "భోగిమంటలు" కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రధాన ఆలయ మహాద్వారం ఎదురుగా గంగాధర మండపం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ముందుగా అర్చకస్వాములు,వేదపండితులు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా పిడ కలు,ఎండుగడ్డి, వంటచెరుకుని వేసి "భోగిమంటలు" వేయబడ్డాయి. సంక్రాంతి సందర్భంగా వేసే భోగిమంటలకు మన సంప్రదాయంలో ఎంతో విశిష్టత ఉంది. ఈ భోగిమంటలు వేయడం వలన దుష్టపీడలు విరగడై, అమంగళాలు తొలగి సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది. ముఖ్యంగా మన సంస్కృతి సంప్రదాయాలపై అందరికీ మరింత అవగాహన కల్పించాలనే భావనతో ఏటా దేవస్థానం ఈ భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో ఈవో ఎం.శ్రీనివాసరావు దంపతులు, శ్రీస్వామివారి ప్రధానార్చకులు హెచ్.వీరయ్యస్వామి,పలువురు అర్చకస్వాములు,స్వామివారి ఆలయ పర్యవేక్షకులు ఎం. హరియ నాయక్, భద్రతవిభాగం పర్యవేక్షకులు ( ముఖ్య భద్రతాధికారి) సి.మధు సూదన్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

**సామూహిక భోగిపండ్లు కార్యక్రమం :**

భోగి పండుగను పురస్కరించుకుని దేవస్థానం సామూహిక భోగిపండ్ల కార్యక్రమాన్ని నిర్వహించింది. అయిదు సంవత్సరాల వయస్సు వరకు గల 100 మందికి పైగా చిన్నారులకు ఈ భోగిపండ్లను వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ..గొబ్బెమ్మలు, గొబ్బిపాటలు,హరిదాసులు, చలిమంటలు మొదలైన వేడుకలతో సంక్రాంతి పండుగ తెలుగు సంప్రదాయాలతో ఎంతగానో ముడిపడి ఉందన్నారు. ఈ సంక్రాంతి పండుగ రోజులలో భోగి మొదటిరోజు అన్నారు. భోగి అనే పదానికి భోగము అనే అర్థాన్ని పండితులు పేర్కొన్నారని చెప్పారు. భోగినాడు ఆచరించే సంప్రదాయంలో చిన్నారులకు భోగిపండ్లను పోయడం అనేది ఒక ప్రధాన సంప్రదాయంగా వస్తోందన్నారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని ఆలయప్రాంగణంలో జరుపుకుంటున్న ఈ చిన్నారులందరూ ఎంతో అదృష్టవంతులని తెలిపారు. చిన్నారులందరికీ శ్రీస్వామి అమ్మవార్ల కృపాకటాక్షాలు ఎల్లవేళలా లభిస్తుండాలన్నారు. ఈ భోగిపండ్లను వేయడం వలన పిల్లలకు పీడలు తొలగి, దృష్టిదోషాలు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని చెప్పబడుతోంది. స్థానికులతో పాటు గుంటూరు,హైదరాబాద్,తణుకు తదితర ప్రదేశాల నుంచి వచ్చిన యాత్రికుల చిన్నారులకు కూడా భోగిపండ్లను పోయడం జరిగింది.

## మహానందీశ్వరుడికి ఘనంగా అన్నాభిషేకం



బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్ న్యూస్ :** మహానంది క్షేత్రంలో పరమేశ్వ రుడి జన్మనక్షత్రమైన ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ మహానందీశ్వర స్వామివారికి ఘనంగా అన్నాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున 1 గంట నుంచి 5 గంటల వరకు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనాన్ని నేటి ఉభయదాతలైన హైదరాబాద్‌కు చెందిన వారనాసి రామ్మోహన్‌రావు, విజయలక్ష్మి దంపతులచే, ఆలయ పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డిలచే పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం శ్రీ మహానందీశ్వర స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించారు. అష్టావిధ మహా మంగళ హారతులిచ్చి ప్రత్యేక అలంకారాలతో భక్తులకు దర్శనం కల్పించారు. స్వామికి సమర్పించిన అన్నాన్ని భక్తులకు ప్రసాదంగా అందజేశారు.

# రోడ్డెక్కిన దౌలత్ ఖాన్ కుటుంబం

- న్యాయం కోసం పోలీసుల ఆశ్రయం
- మాజీ సైనికుని మృతి ఘటనపై భగ్గుమంటున్న ప్రజా సంఘాలు
- మూగబోయిన ప్రధానపార్టీల ధ్వని
- స్పందించిన ఎస్‌డిపిఐ, సిపిఐ, ఆవాజ్ కమిటీ



దౌలత్ ఖాన్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎస్‌డిపిఐ నాయకులు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల మున్సిపాలిటి నిర్లక్ష్యానికి బలైన హవాల్దార్ దౌలత్ కుటుంబం రోడ్డెక్కింది. ఇంటి పెద్ద మృతి ఘటనలో న్యాయం కోసం పోలీసుస్టేషన్ తలుపు తట్టారు. మాజీ సైనికుని మృతి అంశంపై ప్రజా సంఘాలు భగ్గుమన్నాయి. దౌలత్ ఖాన్ కుటుంబానికి న్యాయం జరగాలంటూ ఎస్‌డిపిఐ, సిపిఐ , ఆవాజ్ కమిటిలు స్పందించాయి. ప్రధాన పార్టీలైన టీడీపీ, వైసీపీ, జనసేన, కాంగ్రెస్, సిపిఎం పార్టీల ధ్వని మూగబోయింది. దౌలత్‌ఖాన్ మృతిపై భవిష్యత్తులో కార్యాచరణ ప్రణాళికలకు ప్రజా సంఘాలు సిద్ధమవుతున్నాయి. ప్రభుత్వం మాజీ సైనికులకు కల్పించే పన్ను మినహాయింపుపై నంద్యాల మున్సిపాలిటి ప్రదర్శించిన నిర్లక్ష్యానికి కార్గిల్ యోధుడు దౌలత్‌ఖాన్ తన నిండు ప్రాణాన్ని కోల్పోయారు. నంద్యాల మున్సిపాలిటి తన తండ్రిని హత్య చేసిందని దౌలత్‌ఖాన్ కుమార్తె షరీనా ఆరోపిస్తున్న నేపథ్యంలో పోలీసులు తమ కుటుంబానికి న్యాయం చేయాలని బాధిత కుటుంబం డిమాండ్ చేస్తోంది. ఒక కాకి చనిపోతే సహ కాకులు అక్కడికి చేరి తమ ఆవేదనను వ్యక్త పరుస్తున్న ఘటనను చూస్తుంటాం. దేశ సరిహద్దులో ప్రాణాలను పణంగా పెట్టి భారతదేశ ప్రజల క్షేమం కోసం 24 సంవత్సరాలు పోరాడిన దౌలత్‌ఖాన్ నంద్యాల మున్సిపాలిటి సాక్షిగా కార్యాలయంలో ప్రాణాలను విడిచిన ప్రధాన పార్టీలు నోరు మెదపకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన పార్టీలలో రాష్ట్రస్థాయి నేతలతోపాటు జిల్లా స్థాయి నేతలు ఎందరో ఉన్నా స్పందించేందుకు ముందుకు రాకపోవడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం సంక్రాంతి సెలవులు ఉండటంతో ఆ తర్వాత భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను ప్రజా సంఘాలు సిద్ధం చేస్తున్న నేపథ్యంలో మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

నంద్యాలలో స్థిరపడిన మాజీ సైనికుడు హవాల్దార్ దౌలత్‌ఖాన్ మృతి ఘటన నంద్యాల మున్సిపల్ ఉద్యోగుల చుట్టు ఉచ్చు బిగుసుకుంటుంది. దౌలత్‌ఖాన్ కొనుగోలు చేసిన ఇంటికి ఇంటి పన్ను మినహాయింపు కోసం తిరిగి తిరిగి అలసిపోయి మున్సిపల్ కార్యాలయంలోని రెవెన్యూ విభాగం ఎదుట ప్రాణాలను వదిలిన విషయం పాఠకులకు విధితమే. ఇంటి పన్ను మినహాయింపులో ఎన్నో ఆసక్తికరమైన అంశాలు వెలుగు చూశాయి. నంద్యాల మున్సిపాలిటిలో అడుగడుగున నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. దౌలత్‌ఖాన్ మృతికి బాధితులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దౌలత్‌ఖాన్ కుటుంబం వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. ఘటన జరిగిన ప్రాంతం టూ టౌన్ పోలీసుస్టేషన్ అని చెప్పి పంపించారు.

**ఎస్‌డిపిఐ ఆధ్వర్యంలో ...**

సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దౌలత్ ఖాన్ కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి దారి తీసిన అంశాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అసెంబ్లీ అధ్యక్షులు ఇజాస్ హుసేన్, ఉపాధ్యక్షులు అబ్దుల్ మజీద్‌లు మాట్లాడుతూ దౌలత్‌ఖాన్ కుటుంబానికి ప్రభుత్వం రూ. 50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఇంటి పన్ను మినహాయింపు ప్రొసిడింగ్స్‌ను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వీరి వెంట అక్తర్ హుసేన్, అబ్దుల్ జలీల్, సులేమాన్, హుసేన్ బాష, ఖాజ హుసేన్., కాసీమ్‌తోపాటు ఆ వార్డు నాయకులు పాల్గొన్నారు.

**దేశం కోసం పోరాడం – న్యాయం కోసం పోరాడుతాం – మాజీ సైనికుల సంఘం**

దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన మేము దౌలత్‌ఖాన్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడతామని మాజీ సైనికుల సంఘం ప్రతినిధి రంగనాయక అన్నారు. దౌలత్‌ఖాన్ కుటుంబాన్ని మాజీ సైనికుల సంక్షేమం సంఘం ప్రతినిధులు పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. ఇందుకు కారణమైన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇంటి పన్ను మినహాయింపు డాక్యూమెంట్లను అందించాలని కోరారు.

**వివాదాలకు కూటమి ప్రభుత్వం కేంద్ర బిందువు**
**– ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్‌వలి**



కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వివాదాలకు కేంద్ర బిందువుగా మారిందని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్‌వలి ఆరోపించారు. నంద్యాలలో దౌలత్‌ఖాన్ ఘటన కర్నూలులో మునీరు స్థల వివాదం ఇందుకు నిదర్శనమన్నారు. నంద్యాలలో మున్సిపల్ అధికారుల అవినీతి అక్రమాలకు తట్టుకోలేక దౌలత్‌ఖాన్ మృతి చెందారన్నారు. రోజులు గడుస్తున్నా ఇంత వరకు ఆయన కుటుంబానికి న్యాయం జరుగలేదన్నారు. అధికారులు తెలుగుదేశం పార్టీకి చెందిన వారికిగా ప్రజా ప్రతినిధులు బావిస్తున్నారని ధ్వజమెత్తారు. కనీసం ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు అధికార ప్రతిపక్షాలకు సమయం లేకపోవడం దారుణమన్నారు. గతంలో సలాం ఘటనను ఎన్నికల్లో ప్రతి పార్టీ ఉపయోగించుకొని లబ్ది పొందేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. ముస్లీం మైనార్టీల పట్ల ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని కోరారు. నంద్యాల మున్సిపాలిటిలో ప్రతి శాఖలో అవినీతి ప్రతిధ్వనిస్తుందన్నారు. నంద్యాలకు చెందిన మైనార్టీ నేత ఆ శాఖ మంత్రిగా ఉన్నా ఇటువంటి పరిస్థితి ఒక మైనార్టీ కుటుంబానికి కలగడం కలచివే స్తోందన్నారు. కర్నూలులో మునీర్ ఘటనలో ఎన్నో ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయన్నారు.

**దౌలత్‌ఖాన్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి – ఇన్సాఫ్**



మాజీ సైనికుడు దౌలత్‌ఖాన్ మృతి ఘటన పై సమగ్ర విచారణ జరపాలని ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. నంద్యాల కమిషనర్‌గా నిరంజన్‌రెడ్డి వచ్చినప్పటి నుంచి మున్సిపాలిటిలో అవినీతికి అంతు లేకుండా పోయిందని ఆరోపించారు. గతంలో కొందరు మున్సిపల్ సిబ్బందిని సస్పెండ్ చేసినా మార్పు రాకపోవడం విచారకరమన్నారు. దౌలత్‌ఖాన్ విషయంలో మున్సిపల్ ఉద్యోగులు కనికరం లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి అవమాన పరచారన్నారు. దీంతో మనస్తాపానికి గురైన దౌలత్‌ఖాన్ గుండె ఆగిపోవడం బాధాకరమన్నారు. ఇందుకు బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నంద్యాల మున్సిపల్ ఉద్యోగుల వల్ల అన్యాయం జరిగితే దాడులకు పాల్పడటం సమంజసం కాకపోయినా డీజల్ డీలర్ వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్‌పై దాడికి యత్నించారంటే ఎంతగా విసిగిపోయారో అర్థం అవుతుందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేయాలని కోరారు. లేని పక్షంలో ఇన్సాఫ్ ముస్లీం సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



వన్ టౌన్ పోలీసుస్టేషన్ ఎదుట బాధిత కుటుంబంతో కలసి విలేఖరులతో మాట్లాడుతున్న మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు

# రమణీయం శ్రీ అంభాభవాని రథోత్సవం

■ అమ్మవారిని దర్శించుకున్న నాయకులు

**కోసిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అర్లబండ గ్రామంలో వెలసిన శ్రీఅంభాభవాని రథోత్సం రమణీయంగా, వైభవంగా సోమవారం మఠం పీఠాధిపతులు మఠ్రిస్వామిస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, కలశాభిషేకం, మహామంగళారతి వంటి పూజలను నిర్వహించడం జరిగింది. సోమవారం తెల్లవారుజాము నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి తరలివచ్చి అమ్మవారిని పీఠాధిపతులు మఠ్రిస్వాము లవారిని, ఆయన తనయుడిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ రథోత్సవానికి వైకాపా నాయకులు మురళీరెడ్డి పాల్గొని అమ్మవారిని పీఠాధిపతులను దర్శించుకున్నారు. అనంతరం అశేష జనవాహినిమధ్య అమ్మవారి రథోత్సవంను చేపట్టారు. ఈ రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోస్తును సిఐ మంజునాథ్, యస్ఐ చంద్రమోహన్ బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లవకుశ ఈరన్న, బెట్టన్నగౌడు, నాడుగేని నాగరాజు, మాంతేష్‌స్వామి, బుల్లి నరసింహులు, దొడ్డి నర్సన్న, వందగల్లు లక్ష్మయ్య, బండ్ల గోవిందు, ఎంపిటిసి తాయమ్మ, పరుశురాం, గాదిరెడ్డి, బానుప్రకాష్, హనుమంతరెడ్డి, హనుమప్ప, ఆదెప్ప, ఆనంద్, ఇస్మాయిల్, బసవరాజు, నర్సప్ప, ఖాసీం, షేక్షావలి పాల్గొన్నారు.





# భోగీ వేడుకల్లో ఎస్వీ మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులు



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి సోమవారం భోగీ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి భోగీ మంటలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ జిల్లా ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

# వీరశైవ లింగాయతి సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు వీరశైవ లింగాయతి సమితి ఆధ్వర్యంలో సోమవారం భోగీ పండుగ సందర్భంగా కల్లూరు ఊరు వాకిలి వద్ద ఉన్న శ్రీ లక్ష్మి చెన్నకే శవస్వామి ఆలయం లో ముగ్గుల పోటీలునిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీరశైవ ఐక్యవేదిక అధ్యక్షుడు ఏజీ మల్లికార్జునప్ప, వీరశైవ సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎస్‌వి.శివరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకో వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొం దిన మహిళలకు బహుమతులు అందజేశారు. సంఘం నాయకులు చంద్రశేఖరప్ప, శెట్టి వీరశేఖరప్ప, మల్లయ్య, శంకరయ్య, పెద్దలక్ష్మయ్య, చిక్కప్ప, వీరన్న, నవీన్‌కుమార్, మహేంద్ర, పవన్‌కుమార్, వీరేంద్రకుమార్, శంకర్, విజయ్‌కుమార్, వీరనాగప్ప, వీరన్న పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సేవా సమితి కమిటీ ఎన్నిక

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గోపవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సేవా సమితి కమిటిని గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థుల సమక్ష్యంలో ఎన్నికైనట్లు గౌరవ సలహాదారు వెంకటస్వామి సోమవారం తెలిపారు. ఈ కమిటికి అధ్యక్షులుగా డా.మన్సూర్ బాషా, ఉపాధ్యక్షులుగా పుల్యాల చంద్రా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణా, ట్రెజరర్‌గా వెంకటరమణ, గౌరవ సలహాదారుగా వెంకటస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటి సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు తోడ్పాటును అందిస్తామని తెలిపారు.

# మహానందిలో ఘనంగా బోగి వేడుకలు



బోగి మంటలతో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో బోగి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, శాంతారాంభట్‌ల వేదమంత్రాలతో ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డిచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి బోగి పర్వదిన వేడుకలను నిర్వహించారు. ఆలయ ముందు భాగంలోని నంది సర్కిల్ వద్ద బోగి మంటలను వేసి పర్వదినాన్ని నిర్వహించారు. ఆలయ సిబ్బందితో పాటు భక్తులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

**సామూహిక రేగి పండ్ల వేడుక :** మహానంది పుణ్య క్షేత్రంలో సామూహిక బోగి పండ్ల (రేగి పండ్ల) వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినాయక నంది ఆలయం వద్ద సామూహిక రేగి పండ్లు పోసే సామూహిక వేడుకను నిర్వహించారు. ఆలయ వేదపండితుల వేదమంత్రాలతో నిర్వహించిన ఈ వేడుకకు కేసీ కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి దంపతులు పాల్గొన్నారు. వారితో పాటు ఆలయ అధికారులచే చిన్నారులకు బోగి పండ్లను పోస్తూ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు అర్జునశర్మ, ఉప ప్రధానార్చకులు జనార్ధన శర్మ, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సామూహిక రేగి పండ్లు పోసే కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యాలు

# సంక్రాంతి అంటేనే రైతుల పండుగ

■ వ్యవసాయం అంటే దండగ అనేది పోయి పండగ అనే రోజులు రావాలి

■ బండ లాగుడు ఎద్దుల పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో శ్రీ అనంత నాగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి సంక్రాంతి తిరుణాల సందర్భంగా గ్రామంలో గ్రామ పెద్దలు, గ్రామస్థుల ఆధ్వర్యంలో న్యూకేటగిరి బండలాగుడు ఎద్దుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరై న్యూకేటగిరి బండలాగుడు ఎద్దుల పోటీలను చర్నకోల పట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్రాంతి అంటేనే రైతుల పండగ అని, సంక్రాంతి పర్వదినాన్ని పురష్కరించుకొని రైతులలో ఉత్తేజం, రైతులను సంతోష పరచడానికి గ్రామాలలో ఎద్దుల పోటీలు, బండలాగుడు ఎద్దుల పోటీలు ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఇక మీదట వ్యవసాయం అంటే దండగ అనేది పోయి పండగ అనే రోజు రావాలని, ప్రతి రైతు బాగుండాలని ఆయన అన్నారు. ఈ పోటీలలో 10 జతల ఎద్దులు పాల్గొన్నట్లు కమిటీ నిర్వహకులు తెలిపారు. మొదటి బహుమతి రూ.50 వేలు, రెండవ బహుమతి రూ.40 వేలు, మూడవ బహుమతి రూ.30 వేలు, నాల్గవ బహుమతి రూ.20 వేలు, ఐదవ బహుమతి రూ.10 వేలు, ఆరవ బహుమతి రూ.5 వేలు పోటీలో పాల్గొని గెలుపొందిన వృషభాలకు అందజేయడం జరుగుతుందని అన్నారు. పోటీల్లో పెద్దకొట్టాల బోరెడ్డి కేశవరెడ్డి వృషభాలు 5597 అడుగుల దూరం లాగి మొదటి బహుమతి దక్కించుకున్నాయి. రెండవ బహుమతి కైరవాడి బి లక్ష్మన్న 5314 అడుగులు, బీ శ్రీను, గౌడు ప్యాపిలి శెనగపల్లి వృషబాలు 5108 అడుగులు లాగి మూడవ బహుమతి, నడిపి గిడ్డయ్య రేమట 4968 అడుగులు లాగి నాల్గవ బహుమతి, బాల సుబ్బారెడ్డి పాలూరు వృషబాలు 4903 అడుగులు లాగి ఐదవ బహుమతి, వరలక్ష్మి గౌడ్ రుద్రవరం వృషబాలు 4512 అడుగులు లాగి ఆరవ బహుమతి దక్కించుకున్నట్లు ఎద్దుల పందెంల కమిటీ నిర్వహకులు తెలిపారు. గెలుపొందిన వృషబాలకు వృషబాల యజమానులకు బహుమతులు అందజేశారు. ఈ ఎద్దుల పోటీలలో వాడాల రామనాయుడు, అబ్దుల్ కలాంలు వ్యాఖాతలుగా నిర్వహించి ఎద్దుల పందెంల యజమానులును, ప్రేక్షకులను ఉత్తేజ పరిచే వ్యాఖ్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారాయణరెడ్డి, గిరీశ్వరరెడ్డి, దొరబాబురెడ్డి, టీడీపీ మండల కన్వీనర్, బీసీ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, ఖాతా రమేశ్వరరెడ్డి, ప్రసాదరెడ్డి, కోట్ల నారాయణరెడ్డి, మహేశ్వరరెడ్డి, నాగార్జునరెడ్డి, మాజీ సర్పంచ్ రవికాంత్, టిక్కిలి శ్రీనివాసులు, రమణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మద్దూరు సుధాకర్, రవికుమార్‌యాదవ్, శంకర్, సంపత్, సుబ్బన్న, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, పాల్గొన్నారు.



గెలుపొందిన వృషబాలకు బహుమతులను ప్రకటిస్తున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నిర్వాహకులు

సూర్య



# విద్యుత్ చార్జీలను తగ్గించాలి



అగ్నిమంటల్లో విద్యుత్ బిల్లును దగ్ధం చేస్తున్న దృశ్యం

**గూడూరు,మేజర్ న్యూస్ :**టిడిపి ప్రభుత్వ కూటమి ప్రజలపై మోపిన విద్యుత్ చార్జీల భారాన్ని వెంటనే తగ్గించాలని కోడుమూరు నియోజకవర్గ ప్రాంతీయ సిపిఎం కార్యదర్శి మోహన్ డిమాండ్‌చేశారు. గూడూరు పట్టణంలోని పార్టీ కార్యాలయం ముందు సోమవారం విద్యుత్ బిల్లులను మంటల్లో ఆయన దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు విద్యుత్ బిల్లులు పెంచమని, ఇంటింటికి స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయమ ని హామీని ఇచ్చారన్నారు. ఎన్నికల అనంతరం టిడిపి ప్రభుత్వం కూటమి ప్రజలు, రైతులకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి పేదలపై మరింత విద్యుత్ భారాన్ని మోపేందుకు సిద్ధమైందన్నారు. ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాన్ని నిరసిస్తూ భోగి పండుగ రోజున మంటల్లో విద్యుత్ బిల్లులను తగలబెట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ప్రజలు విద్యుత్ భారాన్ని తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను టిడిపి కూటమి కూడా చేస్తుందన్నారు. దీన్ని పేదలు,ప్రజలు వ్యతిరేకించాలన్నారు. ఎన్నికల ముందు టిడిపి కూటమి ఇచ్చిన హామీలో భాగంగా విద్యుత్ చార్జీలను తగ్గించడం పాటు స్మార్ట్ మీటర్లను ఇంటింటికి ఏర్పాటు చేసే ప్రక్రియను నిలుపుదల చేయాలన్నారు. ప్రభుత్వం పేదలపై అధిక విద్యుత్ భారాన్ని మోపితే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు,ధర్నాలను నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, దానమన్న, మధు, సోమలింగడు, మద్దిలేటి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంద జగన్నాధం మరణం తీరని లోటు

**– ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి నాయకులు**



**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** నాగర్ కర్నూలు లోక్ సభ నియోజకవర్గం నుండి 4 సార్లు ఎంపిగా గెలుపొంది ఆయన మాదిగ సమాజం కోసం గొంతు విప్పిన తొలితరం నేత మంద కృష్ణన్న చేస్తున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ఎల్లప్పుడు అండగా నిలిచిన నాయకుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న డా. మంద జగన్నాథం 12.01.2025వ తేదీన అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. వారి మరణం చాలా బాధాకరమైనదని చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పసులూరి పెద్ద నారాయణ మాదిగ, కొండ రామచంద్ర మాదిగ, మంద నారాయణ మాదిగ, మాణిక్ బాష మాదిగ, చింతమాను ప్రసాద్ మాదిగ, వెంకటేష్ మాదిగ, చిరంజీవి మాదిగలు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు మాకొద్దు .. భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు




నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిది :** ప్రభుత్వ తక్షణమేట్రూఆఫ్ చార్జీలను తగ్గించడంతో పాటు స్మార్ట్ మీటర్లు బిగింపు నిలిపి వేయ్యాలని సిపిఎం పార్టీ నాయకులుగోవిందు డిమాండ్ చేశారు. సోమవారం లక్ష్మీపేటలో పార్టీ ఆద్వర్యలో బోగి మంటల్లో విద్యుత్ బిల్లులు వేసి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సామాన్యుడి నడ్డివిరుస్తుందని ఆరోపించారు. నాడు విద్యుత్ చార్జీలు పెంచమన్నారు. నేడు అధికారంలోకి వచ్చి చేస్తున్నది ఏమిటని కూటమిపాలకులనుప్రశ్నించారు. రమేష్,కృష్ణ,అబ్దుల్లా,పరమేష్,బజారి,శంకర్‌లు పాల్గొన్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..



విజేతలకు బీరువాను అందజేస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాలను పురస్కరించుకొని భోగి పండుగ సందర్భంగా సోమవారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతి బీరువాను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య అందజేశారు. రెండవ బహుమతి డ్రెస్సింగ్ టేబుల్‌ను ఎస్టీయు రాష్ట్ర నాయకులు కుంపటి నారాయణ,మూడవ బహుమతి మిక్స్ బాక్స్‌ను సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్‌లు అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు కాన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థి యువజన, మహిళా సంఘాలు ముగ్గుల పోటీలు నిర్వహించడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు నభీ రసూల్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, తిమ్మయ్య, సురేంద్ర కుమార్, కృష్ణయ్య, పెద్ద ఈరన్న, ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుమంచి, నియోజకవర్గ అధ్యక్షులు పెద్దయ్య, ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ, మహిళా సమాఖ్య నాయకురాలు జయలక్ష్మి, ఎస్టీయు నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ, చంద్రశేఖర్, ప్రజాసంఘాల నాయకులు, ఉపేంద్ర, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా అంతిమయాత్రలో పాల్గొన్న ప్రముఖులు

**పాడే మోసిన భూమా జగత్ విద్యాత్ రెడ్డి**
**నివాళులర్పించిన ఇరిగెల బ్రదర్స్**



పాడే మోస్తున్న భూమా జగద్విఖ్యాతిరెడ్డి

**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో మరణించిన మాజీజెడ్పిటిసి, మండలటిడిపి నాయకులు చాంద్బాషా అంతక్రియలు సోమవారం స్వగ్రామమైన కోటకందుకూరులో జరిగాయి. ఈఅంత్యక్రియలకు తాలూకా టిడిపి నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఇరిగెల సూర్యనారాయణ రెడ్డిలు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు ,జనసైనికులు చాంద్బాషా అంతక్రియలల్లో పాల్గొన్నారు. తాలూకా టిడిపి యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్రెడ్డి చాంద్ బాషా అంతక్రియలో పాల్గొని పాడే మోశారు. ఇరిగల బ్రదర్ చాంద్బాషా భౌతిక దేహానికి నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న ఇరిగెల బ్రదర్స్

వారితోపాటు తెదేపా నాయకులు పసల రాము యాదవ్, కౌన్సిలర్ హుస్సేన్ భాష, చింతకుంట రామ్ శేఖర్ రెడ్డి, నన్నే బైగారిజిలానీ తదితరలు అంత్యక్రియల్లో పాల్గోన్నారు.

# సంక్రాంతి వేడుకల్లో ముగ్గుల పోటీలు..

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండలం రుద్రవరం గ్రామంలో సంక్రాంతి వేడుకలు జోరుగా జరుగుతున్నాయి. సంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు సందడి చేస్తున్నారు. రంగవల్లులతో పండుగకు కొత్త శోభ తీసుకొస్తున్నారు. రుద్రవరం టిడిపి నాయకులు హుస్సేన్ భాష ఆధ్వర్యంలో మహిళలకు రంగురంగుల ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రంగవల్లులతో అందంగా తీర్చిదిద్దారు. విభాగాలకు చెందిన మహిళా ఉద్యోగులు ముగ్గులు వేశారు. సంక్రాంతి యొక్క ప్రాధాన్యతను ముగ్గుల రూపంలో మహిళలు సంక్రాంతి పండుగ ప్రాధాన్యతను చక్కగా వివరించారు. గ్రామంలోని యువకులు,పెద్దలు మహిళలు పండుగను పురస్కరించుకుని వేడుకలు నిర్వహించుకునే అదే ఉత్సాహంతో రంగురంగుల ముగ్గులు వేసి పోటీల్లో పాల్గోన్నారు. ముగ్గుల పోటీలలో బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురలీమోహన్ అధ్యక్షత వహించిన ,గ్రామ మహిళాలు వేసిన ముగ్గులను ఉత్తమమైనవి ఎంపిక చేసి,హుస్సేన్ భాష ఏర్పాటుచేసిన బహుమతులు అందించనున్నట్టు తెలిపారు.



ముగ్గుల పోటీల్లో 12 మంది పాల్గొనగా ఐదు మందికి ప్రత్యేక బహుమతులు అందజేసి, ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యవ నాయకులు హుస్సేన్ భాష, ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ వేణుగోపాల్, నారాయణరెడ్డి, పుల్లారెడ్డి ,వెంకట సుబ్బయ్య , మల్లికార్జున, విద్యనాథ్, గోవిందు , యువకులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# శ్రీశైలం,శిఖరేశ్వరం వద్ద అగ్నిప్రమాదం




**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం, శిఖరేశ్వరం వద్ద ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. చెంచు గిరిజన గూడెంలో షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగాయి. రెండు గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. బియ్యం, సర్టిఫికెట్స్,వంట తదితర సామగ్రి కాలి బూడిదయ్యాయని బాధితులు అంకమ్మ,హనుమయ్య వాపోయారు.

**బాధిత కుటుంబాలకు చేయూత :** శిఖరేశ్వరం చెంచు గిరిజన గూడెంలో షార్ట్ సర్క్యూట్తో రెండు గుడిసెలు దగ్ధమైన సంగతి తెలిసిందే. ఈ మేరకు సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు శ్రీశైల మండల తహశీల్దార్ కార్యాలయం తరఫున 25 కేజీల బియ్యం,నిత్యావసర సరుకులు, కూరగాయలు,వంట సామగ్రి, దుప్పట్లను అందజేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఎం సురేశ్ కుమార్,తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది నాగసాయిరాం,మురళి తదితరులున్నారు.

# సాంప్రదాయబద్ధంగా మల్లన్న వార్షిక ఆరుద్రోత్సవం

**శ్రీ స్వామివార్లకు లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం**
**శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తుల ఉత్తర ద్వార దర్శనం**
**శ్రీస్వామి అమ్మవార్లకు వైభవంగా నందివాహనసేవ,గ్రామోత్సవం**



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ధనుర్మాసంలో వచ్చే ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీశైల మల్లన్న స్వామివారికి వార్షిక ఆరుద్రోత్సవం నిర్వహించారు. ఈ ఆరుద్రోత్సవాన్ని ప్రతి నెలలో మాసోత్సవంగా నిర్వహిస్తుండగా, ధనుర్మాసంలో వచ్చే ఆరుద్రనక్షత్రం రోజున మాత్రం వార్షిక ఆరుద్రోత్సవంగాజరిపించబడుతోంది. ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి శ్రీ స్వామివారికిమహాన్యాసపూర్వకలింగోద్భవకాల ఏకాదశ రుద్రాభిషేకం,అన్నాభిషేకం,బిల్వార్చన,పుష్పార్చన జరిపించారు. సోమవారం వేకువజామున శ్రీ స్వామివార్ల ప్రాతఃకాల పూజల అనంతరం ఉత్సవంలో భాగంగానే నందివాహన సేవ,ప్రధాన పురవీధులలో స్వామి వార్ల ఉరేగింపు నిర్వహించారు. వేకువజామున 3 గంటలకు మంగళవాయిద్యాల అనంతరం 3.30లకు సుప్రభాతసేవ, నిర్వహించబడింది. తరువాత శ్రీ స్వామివార్లకు ప్రాతఃకాలపూజలను జరిపించిన అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను స్వామివారి ఆలయ ముఖమండపంలో ఉత్తరముఖంగా వేంచేబు చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాజీగోపుర ద్వారమండపంలో శ్రీస్వామి అమ్మవా ర్లను ఉత్తర ముఖంగా వేంచేబు చేయించి నందివాహన సేవ జరిపించబడింది. అనంతరం గ్రామోత్సవం జరిపించారు. కాగా ప్రతీ ఉత్సవంలో ఆలయ మహాద్వారమైన తూర్పుద్వారం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్ళే స్వామి అమ్మవార్లు సంవత్సరంలో రెండు పర్యాయాలు మాత్రమే ఉత్తరద్వారమైన శివాజీగోపురం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్ళడం విశేషం. ముక్కోటి ఏకాదశి రోజున,శివముక్కోటి రోజున (వార్షిక ఆరుద్రోత్సవం రోజున) ఈ విధంగా శ్రీస్వామిఅమ్మవార్లు ఆలయ ఉత్తరద్వారం నుంచి గ్రామోత్సవానికి తరలివెళ్తారు. గ్రామోత్సవం తరువాత కూడా భక్తులు స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను దర్శించుకు నేందుకు వీలుగా ఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపం ఉత్తరం వైపున (బలిపీఠం సమీపంలో) వేంచేబు చేయించడం జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ప్రారంభమైన తరువాత భక్తులను సర్వదర్శనానికి అనుమతించడం జరిగింది. ఈ ఉత్సవంలో కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు దంపతులు, శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, స్థానాచార్యులు (అధ్యాపక) ఎం. పూర్ణానంద ఆరాధ్యులు,సీనియర్ వేదపండితులు గంటి రాధకృష్ణశర్మ, ఆలయ పర్యవేక్షకులు,ముఖ్యభద్రతా అధికారులు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు


వెల్దుర్తి ఎస్సై అశోక్

**వెల్దుర్తి మేజర్ న్యూస్:** సంక్రాంతి పండగ సందర్భంగా వెల్దుర్తి మండల పరిధిలోని ప్రజలకు వెల్దుర్తి పోలీసుల తరపున సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పట్టణ ఎస్ఐ జి.అశోక్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగ ప్రజలందరూ సంతోషకర వాతావరణంలో జరుపుకోవాలని వెల్దుర్తి కోరుకుంటూ, సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలందరికి పలు సూచనలు చేశారు. పండగ పేరుతో కోడిపందెలు, పేకాట మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠీన చర్యలు తీసుకోనబడునని అన్నారు. సాంప్రదాయ క్రీడలపేరుతో అసాంఘిక కార్యకలాపాలకు ఎవ్వరు పాల్పడరాదని, గతంలో సంక్రాంతి పండుగ సమయంలో కోడి పందేలు, జుదాలకు పాల్పడిన వారిపై గట్టి నిఘా పెట్టడమైనదని అన్నారు. కోడి పందేలు, జుదాలు, పేకాట వంటి వాటిని ఆడిన, ఆడించిన వారిపై కేసులు నమోదైన యెడల, అట్టివారికి ఉద్యోగ అవకాశాలు మరియు ఇతర దేశాలకు వెళ్ళుటకు పాస్ పోర్ట్ వంటివి మంజూరు చేయుటకు వీలుకాదని అన్నారు. పల్లెలో అక్రమముగా మద్యం అమ్మడము, బెల్టు షాపులు నిర్వహించడం, నాటుసారా తయారుచేయటము మరియు అమ్మటం చేసే వారిపై గట్టి నిఘా ఉంచటమైనదని, ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే వారిపై షీట్లు తెరువబడును, మరియు పీ. డీ ఆక్ట్ ప్రకారం కఠీన చర్యలు తీసుకోనబడునని తెలిపారు. పల్లెలో పండుగ సమయలో, ప్రశాంత వాతావరణని భంగం కలింగించి, ఘర్షణలకు పాల్పడితే వారిపై రౌడీ షీట్లు తెరుస్తామని హెచ్చరించారు. పండుగ సమయంలో వేరే ఊర్లకు పోవు వారు, వారికీ సంబందించిన విలువైన వస్తువులు, నగలు, డబ్బును సురక్షితంగా ఉంచుకొనే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వేరే ఊర్లకు పోవు వారు పోలీసుస్టేషన్‌లోవివరాలు అందిచవలసినదిగా కోరుతున్నాము. అటువంటి ఇళ్ళ పై, రాత్రి గస్తి తిరిగే పోలీసు వారు ఎలాంటి దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. సొంత వాహనాలో వేరే ఊర్లకు ప్రయనిచేవారు, తగిన జాగ్రత్తలు తీసుకొని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా ప్రయాణం చేయాలని జాగ్రత్తలు తెలియజేశారు.

# పంటలకు పగటి పూట విద్యుత్ను అందించాలి

**గంట పాటు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిరసన**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** పంట పొలాలకు సంబందించిన విద్యుత్ సరఫరాను అధికారులు పగటి పూటనే చేయాలని కోరుతూ హెచ్ కైరవాడి గ్రామానికి చెందిన రైతులు రమణారెడ్డి, నజీర్, బాషా, జనార్ధన్ అబ్దుల్ కయ్యూమ్ లతోపాటు మరో 20 మంది గోనెగండ్ల విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ విద్యుత్ అధికారులు. రైతుల పంటపొలాలకు ఇచ్చే కరెంట్ను వేళపాల లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు ఇస్తున్నారని దీంతో రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. రాత్రి


విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర వినతి పత్రం అందజేస్తున్న రైతులు

పూట కరెంట్ ఇవ్వడంతో రైతులకు ఇబ్బందిగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పగటి పూట 8 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు లేదా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం గంటల వరకు పొలాలలోని బోరు మోటర్లకు కరెంట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పలు మార్లు సమస్యలను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికి సమస్యను పరిష్కరించలేదని వారు అన్నారు. కావున ఇప్పటికైౖ విద్యుత్ అధికారులు స్పందించి రైతుల సమస్యను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ వేళలు మార్చలని కోరారు. సమస్యలతో కూడిన వినతి పత్రంను విద్యుత్ సిబ్బందికి అందజేశారు. సిబ్బంది ఇందుకు స్పందించి సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళతామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు వలి, ఇద్రూస్, వెంకటేష్, విశ్వక్ రైతులు పాల్గొన్నారు.

# చింతలచెరువులో ముగ్గుల పోటీలు



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని చింతలచెరువు గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మొదటి రోజు సోమవారం భోగి పండుగ రోజున స్థానిక వైఎస్సార్సిపి ఎంపీటిసి సభ్యులు ఎద్దుల రాజేశ్వరి, లక్ష్మీరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామానికి చెందిన యువతులు, మహిళలు సుమారు 30 మంది పాల్గొని వివిధ రకాల ముగ్గులను వేసి రంగవల్లులు ఆకట్టుకోనే విధంగా చిత్రీకరించారు. ఈ పోటీల్లో పాల్గోన్న ముగ్గురికి ప్రథమ బహుమతిగా రూ.1516, ద్వితీయ బహుమతికిగా రూ. 1116, తృతీయ బహుమతిగా రూ.5116లు నగదు. కన్సోలేషన్ బహుమతులుగా సుమారు 10 మందికి గృహోపకరణాలను వైఎస్సార్సిపి నాయకుడు ఎద్దుల లక్ష్మీరెడ్డి అందజేశారు. ఈ ముగ్గుల పోటీలతో గ్రామంలో మరికొంత పండుగ శోభ సంతరించుకుంది. సాంప్రదాయ పండుగల సందండిని గ్రామీణ ప్రాంతాలలో యువతి, యువకులు, మహిళలు మర్చిపోకూండా



ముందు తరాల వారికి పండుగల ప్రాశస్త్యన్ని తెలియపరచి ఉత్సహాపరచటానికి ఇలాంటి సాంప్రదాయ బద్ధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని గ్రామనాయకులు లక్ష్మీరెడ్డి. గణపతిరెడ్డి.జయరామిరెడ్డి తదితరులు అన్నారు.

నాగేశ్వర,చెన్నకేశ్వర స్వామి ఆలయాల్లో

# ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో శ్రీ అనంత నాగేశ్వరస్వామి, శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయాల్లో సంక్రాంతి పర్వదినం బోగి రోజున గ్రామంలో స్వామి, అమ్మవార్లు భక్తులచే ప్రత్యేక పూజలు అందుకున్నారు. ఉదయం నుంచే భక్తులు స్వామివార్ల ఆలయానికి చేరుకొని కాయకర్పూరం సమర్పించి స్వామివారి, అమ్మవార్ల కృపకు పాత్రులయ్యారు. శ్రీఅనంత నాగేశ్వరస్వామి, శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామివార్లకు కొలిచిన వారికి కోర్కెలు తీర్చే వారని భక్తులు తెలిపారు. స్వామి, అమ్మవార్లను ప్రత్యేక అలంకరణలో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.



# భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు



**పాములపాడు ,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ బిల్లు పెంచేది లేదని చెప్పిన హామీ విస్మరించడంతో సిపిఎం పార్టీ నాయకులు సోమవారం సంక్రాంతిభోగిమంటల్లో విద్యుత్ బిల్లులు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి సోమన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం పెంచిన విద్యుత్ బిల్లులను ఖండించి అధికారంలోకి వస్తే బిల్లులు పెంచబోమని స్మార్ట్ మీటర్ల బిగించామని చెప్పిన హామీలను తుంగలో తొక్కుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విమర్శలు గుర్పించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్యుత్ బిల్లులు పెంచి ప్రజలపై 18 వేల కోట్లు భారం వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ రవణమ్మ రామచంద్రుడు రంగారెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన కరెంటు బిల్లులు వెంటనే తగ్గించాలి

**బోగిమంటల్లో కరెంటు బిల్లులు దగ్ధం**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జిలను వెంటనే తగ్గించాలని సీపీఎం మండల కార్యదర్శి కరుణాకర్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం బోగి సందర్భంగా స్థానిక బస్టాండ్ ప్రాంగణం నందు మంటలలో పెంచిన కరెంట్ బిల్లులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు ఎన్నికల ముందు కరెంట్ బిల్లులు పెంచమని చెప్పి ఓట్లు వేయించుకోని పదవిలోకి వచ్చిన తరువాత కరెంట్ బిల్లులు పెంచడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీకు కట్టుబడి కరెంట్ బిల్లులను వెంటనే తగ్గించాలని కోరారు. ఈకార్యక్రమంలోసీపీఎం,కేవీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.


బోగి మంటల్లో కరెంటు బిల్లులను దగ్ధం చేస్తున్న దృశ్యం

# కాటసానిని కలిసిన పెద్ద ఈశ్వరయ్య

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన కురువ పెద్ద ఈశ్వరయ్య సోమవారం నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని కలిశారు. పెద్ద ఈశ్వరయ్య కాటసాని రాంభూపాల్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు. కాటసాని రాంభూపాల్‌రెడ్డి స్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల చిన్నటేకూరు గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు బోర్లకు మరమ్మతులు


బోర్లకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పడిగిరాయి గ్రామంలో ఈ నెల 21, 2వతేదీల్లో జరుగుతున్న గ్రామ దేవతల దేవర ఉత్సవాల్లో ఎలాంటి మంచినీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్తగా గ్రామంలో ఉండే తాగునీటి బోర్లకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలోని పలు బోర్లకు సింగిల్ ఫేజ్ విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేశారు. హ్యాండ్ పంప్‌బోర్లకు అదనపు పైపులు వేసి నీళ్లు ఎక్కువగా వచ్చే విధంగా పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ సలహాదారుడు బోడిబండ హనుమంతు, పంచాయతీ కార్యదర్శి రాజునాయక్‌లు మాట్లాడుతూ దేవర ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు పాల్గొంటారని, అందువల్ల నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు పాత బోర్లకు మరమ్మతులు చేపట్టడంతోపాటు మరికొన్ని బోర్లకు విద్యుత్ మోటార్లను బిగించామన్నారు.

# సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు



**పాములపాడు, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చౌడేశ్వరి దేవి ఆలయం ఆవరణలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చల్ల దామోదర్‌రెడ్డి మాట్లాడుతూసంక్రాంతి పండుగ సాంప్రదాయాలు తెలిపేందుకే ఈ పోటీలో నిర్వహిస్తున్నామని మహిళలు సంతోషంగా పోటీల్లో పాల్గొనడం సంతోషకరమని చెప్పారు ఇతర దేశాలు భారత దేశ సంప్రదాయాలను గౌరవిస్తున్నాయని మన దేశంలో మాత్రం సంప్రదాయాలు సరిగ్గా ఆచరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో వివేకానంద విద్య విహార్ కరెస్పాండ్ ఆర్ యస్ అర్ గోపాల్ బిజెపి మండల అధ్యక్షుడు మురళి మోహన్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలను తగ్గించాలి

**– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య**


భోగి మంటల్లో విద్యుత్ చార్జీల బిల్లులను కాల్చివేస్తున్న నాయకులు

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్‌సర్కిల్ కూడలిలో పెంచిన విద్యుత్ చార్జీల జిఓ ప్రతులను భోగి మంటల్లో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాకముందు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీల భారం తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టాక విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై పెనుభారం మోపడం జరిగిందని విమర్శించారు. కూటమి నాయకులు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్, కృష్ణయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు జయ లక్ష్మీ, సాలమ్మ, చంద్రమ్మ, రామాంజి, నాయకులు రవి, అబ్బాస్, హనుమన్న, ప్రసాద్, సుధాకర్, పాల్గొన్నారు.

- స్టేడియం ఆవరణలో సంక్రాంతి శోభ
- అలంకరించిన గంగిరెద్దుల విన్యాసం
- పోటీలను ప్రారంభించిన టీజీ సతీమణి రాజ్యలక్ష్మి





# ముగ్గుల పోటీలకు అనూహ్య స్పందన

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** డీవీఆర్ బ్రాడ్‌బ్యాండ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో నిర్వహించిన ముగ్గుల పోటీకి అనూహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ సతీమణి టీజీ రాజ్యలక్ష్మి హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు సంప్రదాయాలకు అనుగుణంగా మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొనడం అభినందనీయ మన్నారు. ప్రతి మహిళ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులు వేశార న్నారు. అనంతరం డీవీఆర్ బ్రాడ్‌బ్యాండ్ అధినేత డి.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడు తూ మాజీ ఎంపీ టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మార్గదర్శకంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశామన్నారు. 2020 నుంచి ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నా మన్నారు. డీవీఆర్ సిటీ డివిటల్ జనరల్ మేనేజర్ మహేష్ మాట్లాడుతూ ఈ నెల 15వతేదీన పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు మూడులీటర్ల గ్యాస్ కుక్కర్‌ను అందజేస్తున్నామన్నారు. సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జబర్దస్త్ యాంకర్ రేష్మితోపాటు యాంకర్ దీప్తి, నేపథ్య గాయకులు హనుమాన్, సాయిశిల్పాతోపాటు జబర్దస్త్ నటులు హాజరవుతున్నట్లు తెలిపారు. అనంతరం నిర్వహించిన గంగిరెద్దుల పోటీలు ఎంతగానో అలరించాయి.

## కోడి పందేలపై పోలీసుల దాడులు..

- అదుపులో 13 మంది

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని బసవాపురం గ్రామం వద్ద నిర్వహిస్తున్న కోడి పందేల బరిపై పోలీసులు దాడులు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ దాడుల్లో 19 బైక్‌లు, ఒక ఆటో, 5 కోళ్ళు, 13 మందిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మరికొందరు తప్పించుకున్నారని, వారి కోసం గాలింపు చేపట్టినట్లు ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు.




















